క్లుప్తంగా

శ్రీను అంతిమ యాత్రలో వరికూటి



టంగుటూరులో శ్రీను అంతిమ యాత్రలో వరికూటి

టంగుటూరు: వైఎస్సార్ సీపీ నాయకుడు ఎస్.కె శ్రీను (వెల్డన్ శ్రీను) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. శనివారం వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, శవ పేటికను శ్మశానం వరకు మోశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కుటుంబానికి అండగా ఉంటానన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంకమ్మతల్లి ఆలయానికి విరాళం

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణానికి పట్టణానికి చెందిన కోట సుజాతరాణి, ఆమె కుమారుడు పృథ్వీ రాజ్ కలిసి గ్రాము బంగారం విలువైన రూ.6251లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, కోవూరు మాలకొండయ్య, మాదాల మాల్యాద్రి, మద్దెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కనిగిరి రూరల్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ మాజీ జాతీయ అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌యాసీన్, గుజ్జుల బాలిరెడ్డి, జీపీ రామారావు, పుట్టా సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ పవన్ కళ్యాణ్, సయ్యద్ ఇర్ఫాజ్, గూడూరి సురేష్, కాశిరాజు, యేసుబాబు, విజయకాంత్, కె. రమేష్, తాషీర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వెలిగండ్ల: మండలంలోని రామగోపాలపురం సచివాలయంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.సుకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొని ఇంటింటికీ తిరిగి గడిచిన నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల విధిగా హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

మంత్రి సురేష్‌ను సన్మానించిన సెర్ప్ ఉద్యోగులు



మంత్రి ఆదిమూలపు సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను సన్మానిస్తున్న ఉద్యోగులు

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులకు జీతం పెంచుతూ జీవో నంబర్ 64 విడుదల చేసిన సందర్భంగా వారు శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. 23 శాతం జీతాన్ని పెంచుతూ జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డీఆర్‌డీఏ-వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, ఏపీఎంలు వెంకటయ్య, పోలయ్య, కృపమ్మ, శ్రీనివాసులు, ఎడ్వర్డ్, సీసీలు షేక్ ఇబ్రహీం, వై.జ్యోతి, నాగయ్య, శ్రీనివాసులు, ఆశీర్వాదం పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్ల పరిశీలన

కొత్తపట్నం: మండలంలో నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ పీడీ శీనారెడ్డి, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి శనివారం పరిశీలించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సమకూర్చిన పొక్లెయిన్‌తో నెల రోజుల నుంచి చేస్తున్న పనులను వారు పరిశీలించారు. గ్రావెల్ రోడ్లు వేయడానికి ముందుగా చెట్లు, పిచ్చిమొక్కలు తొలగించి డొంకలు ఎత్తుపల్లాలను లెవలింగ్ చేసేందుకు ఎంపీ మాగుంట పొక్లెయిన్‌ను ఉచితంగా ఏర్పాటు చేశారని వారు తెలిపారు. తద్వారా కాంట్రాక్టర్ కూడా ముందుకు రావడంతో గ్రావెల్ రోడ్లు పూర్తవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. పాదర్తి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఇరిగేషన్ చెరువు వరకు, రంగాయపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఇరిగేషన్ చెరువు వరకు గ్రావెల్ రోడ్లను పరిశీలించారు. ఎంపీపీ లంకపోతు మాట్లాడుతూ ఇరిగేషన్ చెరువు కట్టపై గ్రావెల్ రోడ్డు వేయాలని పీడీ దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి అనుమతి తీసుకున్న తర్వాత రోడ్డు వేయాలని అధికారులను పీడీ ఆదేశించారు.

కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ఘనంగా సన్మానం
- కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండా మళ్లీ ఎగురేద్దాం
- టీడీపీ దుష్ప్రచారాలను సమష్టిగా తిప్పికొడదాం



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న చైర్మన్ గఫార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు

కనిగిరి రూరల్: కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండాను మళ్లీ ఎగురవేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేద్దామని ఎమ్మెల్యే, ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే బుర్రాను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడిగా చట్టసభల కోటాలో నియమించినందుకు శనివారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో దోచుకో.. దాచుకో... పంచుకో తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగుతుందన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలపై పార్టీ శ్రేణులంతా సమష్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ఎన్నికుట్రలు పన్నినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్ కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్ తిరుపతిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, సత్యవతి, రామనబోయిన శ్రీను, షఫీ ఆజాద్, దాసరి మురళి, శ్రీరాం సతీష్, రాజీవ్, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, ఎస్‌కే ఖాజా, జి.బ్రహ్మలింకన్, మీరావలి, తిరుపతయ్య, సిద్ధారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ద్రోణాదుల చెంచులు, గుర్రం మాల్యాద్రి చౌదరి, బొట్టు శ్రీను నాయుడు, పసుపులేటి అరుణోదర్, పాతకొట్టు రమణారెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకుందాం



జరుగుమల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



చింతలపాలెంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ, నాయకులు హుసేన్‌రెడ్డి

పామూరు: మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు, త్యాగధనుల విజయగాథలను మననం చేసుకుని జన్మభూమి రుణం తీర్చుకుందామని ఎంపీడీఓ ఉట్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతలపాలెంలో శనివారం సర్పంచ్ మెడబలిమి గురవయ్య అధ్యక్షతన ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో నా భూమి నాదేశం, వసుధకు వందనం, వీరులకు సెల్యూట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వల్లే స్వాతంత్ర్యం లభించి నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామన్నారు. ఈసందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ మాల్యాద్రి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ నాయబ్ రసూల్, ఎంపీటీసీ యం.ఆదిలక్ష్మమ్మ, కేతు ఎస్‌వీ బ్రహ్మారెడ్డి, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కోడూరి రామసుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): నాభూమి నా దేశం, హర్ ఘర్ తిరంగ, వీరులకు వందనం కార్యక్రమాలను మండలంలోని అగ్రహారం, రేగులచలక గ్రామాల్లో శనివారం నిర్వహించారు. ఏపీఓ వాక్యవతి, సర్పంచ్ చీర్లదిన్నె రాధల ఆధ్వర్యంలో అగ్రహారంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి సెల్యూట్ చేసి, పైలాన్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేసి జాతి ఐక్యతను చాటాలన్నారు. జాతీయ జెండాలు పోస్టాఫీసుల్లో అందుబాటులో ఉంటాయన్నారు. హెచ్ఎం కె.రామసుబ్బారావు, జాజం అనూష, లక్ష్మీనారాయణ, గాదంశెట్టి లక్ష్మీనరసయ్య, కార్యదర్శి సురేష్, వీఆర్‌ఓ శ్రీను, విజయభాస్కర్, జి.గురుబ్రహ్మం, రత్నబాబు, పిడతల చిరంజీవి, ఎఫ్ఏ గురవమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా మట్టి నాదేశం కార్యక్రమం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యంకోసం పోరాడిన సమరయోధులను స్మరించుకోవాలన్నారు. శిలాఫలకం ఏర్పాటు చేసి, మొక్కలు నాటారు. మట్టిని సేకరించి ఢిల్లీకి పంపేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ ఈశ్వరమ్మ



అగ్రహారంలో మొక్కలు నాటుతున్న నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

వెలిగండ్ల: దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన సమరయోధులను స్మరించుకోవాలని ఎంపీడీఓ టి. సుకుమార్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలోని వెలిగండ్ల కస్తూరిబా పాఠశాల, గుడిపాటిపల్లిలో నా భూమి నాదేశం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నా భూమి నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మొక్కలు నాటారు. ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ టి.సురేష్‌బాబు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ టి.దేవసహాయం, కస్తూరిబా ప్రత్యేకాధికారి కొండమ్మ, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మేడం ఆదిరెడ్డి, యెలికె నారాయణ, టి.నవకుమార్ పాల్గొన్నారు.

త్యాగధనులకు రుణపడి ఉండాలి

జరుగుమల్లి: మాతృ భూమి కోసం సర్వం త్యాగం చేసిన త్యాగధనులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని ఎంపీడీఓ కె.జలజాక్షి అన్నారు. మండలంలోని రెడ్డిపాలెం, దావగూడూరులో నాభూమి నాదేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనాలు అర్పించడం ప్రతి ఒక్కరి విధి అన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేసి, మెక్కలు నాటారు. ఏపీఓ కొక్కిలిగడ్డ నాగరాజు, దావగూడూరు సర్పంచి చెన్నారెడ్డి రామ్మూర్తి, రెడ్డిపాలెం సర్పంచి సోము సరస్వతి సచివాలయ కార్యదర్శి చంద్రకళ, పాల్గొన్నారు.



అగ్రహారంలో పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద సెల్యూట్ చేస్తున్న అధికారులు, నాయకులు, విద్యార్థులు



వెలిగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ, బాలికలు

సమాజ చైతన్యంలో జేవీవీ పాత్ర కీలకం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- కనిగిరిలో జేవీవీ జిల్లా 17వ మహాసభలు



పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: సమాజ చైతన్యంలో జనవిజ్ఞాన పాత్ర కీలకమని ఎమ్మెల్యే, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన జేవీవీ 17వ జిల్లా మహాసభల్లో ఎమ్మెల్యే బుర్రా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం డాక్టర్ టి.చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జేవీవీ కార్యకర్తలు సైన్స్ అభివృద్ధికి చేపడుతున్న కృషిని కొనియాడారు. జేవీవీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టును తయారు చేయాలని కోరారు. జేవీవీ సైన్స్‌ను ప్రచారం చేస్తూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, సైన్స్ రచయిత ఎస్ వెంకట్రావ్‌శాస్త్రి, జేవీవీ నాయకులు జడ్ రమణయ్య, మూలె మాలకొండారెడ్డి, కె.సుబ్రహ్మణ్యం, డాక్టర్ జవహర్, బషీరా, గిరిజ, స్వరూప రెడ్డి, ఎస్‌కే ఖాజా హుస్సేన్, జి.శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. తొలుత సైన్స్ మ్యాజిక్ ప్రదర్శనలు, కళ్లకు గంతలు కట్టుకుని బైక్ నడపడం వంటి ప్రదర్శనలు చేశారు.

27న గద్దర్ సంస్మరణ సభ



సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

కందుకూరు: ప్రజా వాగ్గేయకారుడు, కవి, రచయిత గద్దర్ సంస్మరణ సభను ఈ నెల 27న కందుకూరులో నిర్వహించనున్నట్లు ప్రజాకవులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య ఉద్యమాలకు గద్దర్ మరణం తీరని లోటని, భారతదేశ విప్లవ, దళిత, బహుజన సాహిత్య సాంస్కృతిక అంశాలు గద్దర్ జీవితంలో పెనవేసుకుని ఉన్నాయన్నారు. గద్దర్ తన జీవితంలో రాసిన రాత, ఆడిన ఆట, పాడిన పాటలను మననం చేసుకుంటూ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక, మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాలేటి కోటేశ్వరరావు, గేరా చిరంజీవి, కళ్లగుంట మోహన్‌రావు, బి వెంకటేశ్వర్లు, ఎస్‌కే గౌస్, బూసి సురేష్, రావినూతల ముత్తు, గాండ్ల హరిప్రసాద్, బివి రమణ, పల్నాటి చెన్నయ్య, సూర్యనారాయణ, సుభానిసూర్యం, పానుగోటి ప్రభాకర్, దాసరి మల్లిఖార్జున, శరత్, డి.మల్లి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పనిచేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనిచేద్దామని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో కనిగిరి, పీసీపల్లి మండలాలకు చెందిన గుంటుపల్లి, చింతగుంపల్లి, ఇర్లపాడు, పునుగోడు, పంచాయతీలకు చెందిన నాయకులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలన్నారు. సమష్టిగా పనిచేసినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. జెడ్పీటీసీ ఓకే రెడ్డి, గుర్రం మాల్యాద్రి చౌదరి, పోలు జయరామిరెడ్డి, ఓంకార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లక్కి పోగు తిరుపతిరెడ్డి, మహేష్ నాగ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైవే రోడ్డు పనుల పరిశీలన



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కందుకూరు: కందుకూరు పట్టణ బయటవైపు జరుగుతున్న 167బీ జాతీయ రహదారి పనులను సీపీఐ జాతీయ నాయకుడు రావుల వెంకయ్య, నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు శనివారం పరిశీలించారు. చెర్లోపాలెం వద్ద రోడ్డు ప్రారంభం నుంచి ఓవీరోడ్డులో కలిసే వరకు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ జాతీయ రహదారి భూమిలిచ్చిన రైతులకు నష్టపరిహారం అందిందా లేదా, రహదారి పనులు నాణ్యతగా ఉన్నాయా లేదా అనే విషయాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, వెంకటేశ్వర్లు, సుభాన్ పాల్గొన్నారు.

137 మందికి వైద్య పరీక్షలు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మానవతా సంస్థ చైర్మన్ రామిరెడ్డి

పామూరు: మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి అతిథి గృహంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి ప్రారంభించారు. వైద్యశిబిరంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ శ్వేతారెడ్డి, డాక్టర్ వాసు పాల్గొని 137 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మానవతా సంస్థ కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు పోలక తిరుపతిరెడ్డి, కార్యదర్శి డీవీ మనోహర్, అంబటి కొండారెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, ఆకుల మాల్యాద్రి, యేల్చూరి బాలకొండలరావు, కొరివి రమణయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం



కంటి పరీక్షలు చేస్తున్న శాంతిరామ్ వైద్యులు

పెద్దదోర్నాల: దాతల సహకారంతో వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల నాయకుడు గుమ్మా యల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఫాదర్ ఫెర్రర్ ఆడిటోరియంలో సన్నిధి రాజారావు హేమ ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మెగా కంటి వైద్య శిబిరం, గుండె (ఈసీజీ) చెకప్, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యల్లేష్ మాట్లాడుతూ సన్నిధి రాజారావు హేమ ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల నుంచి దాదాపు 200 మంది వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో నంద్యాల శాంతిరామ్ మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ కంటి ఆస్పత్రి వైద్యులు పరీక్షలు చేశారు. వారిలో శాస్త్ర చికిత్స కోసం 100 మందిని ఎంపిక చేసి వారిని నంద్యాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ చిత్తూరి హారిక , వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు వెన్నా కాశిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, పంచాయితీ ఈఓ మోహనరావ్, సన్నిధి కిశోర్‌కుమార్, సన్నిధి కరుణాకర్ పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 273

కొండపి: స్థానిక వేలం కేంద్రం అధికారి ఎస్. రామారావు నిర్వహించిన పొగాకు వేలంలో పొగాకు అత్యధిక ధర కిలో రూ. 273లు పలికింది. వేలం కేంద్రం పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలెం, వెంకట కృష్ణాపురం, ముక్కోరుపాలెం, తాటాకులపాలెం, పోలిరెడ్డిపాలెం, సతుకుపాడు, కె. అగ్రహారం గ్రామాలకు చెందిన రైతులు శనివారం అమ్మకానికి 1814 పొగాకు బేళ్లు వేలానికి పెట్టారు. వ్యాపారస్తులు 1729 బేళ్లు కొనుగోలు చేసి వివిధ కారణాలతో 41 పొగాకు బేళ్లు తిరస్కరంచారు. అత్యల్ప ధర రూ. 150 పలికింది. సరాసరి ధర రూ. 259.68 పలికింది.

పొగాకు సరాసరి రూ. 265



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో పొగాకు సరాసరి రూ. 265 పలికింది. జమ్ములపాలెం, తుమాడు, కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 1280 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 1238 కొనుగోళ్లు జరిగగా, 42 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర రూ. 277 కాగా, కనిష్ట ధర రూ. 159 పలకగా, సరాసరి రూ. 265. 47 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 38 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

3081 బేళ్ల కొనుగోలు

కందుకూరు: వేలం చివరి రోజుల్లో పొగాకు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వేల సంఖ్యలో బేళ్ల అమ్మకాలు జరుగుతున్నాయి. శనివారం జరిగిన వేలంలో కందుకూరులోని రెండు వేలం కేంద్రాల్లో 3081 బేళ్లను విక్రయించారు. దీనిలో భాగంగా కందుకూరు-1వ పొగాకు వేలం కేంద్రంలో 1595 బేళ్లను వేలానికి ఉంచగా 1489 బేళ్ల, కందుకూరు-2లో 1722 బేళ్లను వేలానికి ఉంచగా 1592 బేళ్ల కొనుగోలు చేశారు. కేజీ పొగాకు అత్యధిక ధరలు వరుసగా రూ.280, రూ.277 వచ్చాయి. అలాగే అత్యల్ప ధరలు రూ.160, రూ.161 వచ్చాయి.